# "ఆదాము నందు" సమస్యలు మరియు "క్రీస్తునందు" ఆశీర్వాదములు

## The Problems "In Adam" and the Blessings

**పాఠ్యోద్దేశము :** లోక రాజ్యములో "ఆదామునందు" ఉన్న పరిపక్వతగల ప్రజలందరు ఓడిపోయిన వారుగాను మరియు "క్రీస్తు నందు" విశ్వాసులైన వారందరు గెలిచిన వారుగాను ఎలా ఉంటారో తెలియచేయుట.

**లేఖనము :** రోమా 5:12-21.

### పాఠము

మొదటి భాగములో ఉన్న ఈ పాఠములు రోమా పత్రిక యొక్క మన అభ్యాసము కొరకు ఒక ఉపోద్ఘాతమును/ పీఠికను రూపొందిస్తాయి. ఈ గొప్ప పత్రికను మనము సమీపించునట్లు అవి తప్పక సహకరించును. బైబిలునందు మరి ఏ ఇతర పత్రికలలో కనిపించని విధంగా మానవాళి కొరకైన దేవుని ప్రణాళిక యొక్క వివరములు తెలియచేయబడ్డాయి. మన పాఠ్యభాగము పీఠికలో ఒక భాగము వలె ఎన్నుకొనబడినది. ఎందుకంటే ఇక్కడ పౌలు "ఆదామునందు" ఉన్న పరిపక్వత చెందిన ప్రజల యొక్క సమస్యలను మరియు "క్రీస్తునందు" ఉన్న దేవుని కృపను స్పష్టంగా స్థాపించుచున్నాడు.

పన్నెండవ వచనములో, పౌలు "డియా టుటో" (dia touto) అను గ్రీకు పదమును వాడియున్నాడు. ఇది N.I.V లో "therefore - **కాబట్టి**" అని మరియు K.J.V లో "wherefore - **ఇట్లుండగా**" అని అనువదింపబడినది. అయితే తెలుగు బైబిలులో ఈ సమస్య లేదు. "Wherefore - ఇట్లుండగా" అనునది చక్కటి తర్జుమా అని చెప్పవచ్చు. గ్రీకు పదమైన "డియా టుటో" లోకములోనికి పాపము ప్రవేశించిన మార్గమును సూచిస్తుంది. "డియా" అనగా ఒక కార్యము యొక్క మార్గము (Channel of an act) "టుటో" అనగా సంగతి (the thing).

> *ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.* *రోమా 5:12.*

రోమా 5:1 లో గ్రీకు పదము "ఊవ్" (ouv) K.J.V లోను మరియు N.I.V. లోను కాబట్టి అని తర్జుమా చేయబడినది. గ్రంథకర్త అంతకు ముందు చెప్పిన విషయాలకు "**కాబట్టి**" అనుపదము జతచేస్తుంది. యూదులైనను, అన్యులైనను నీతిమంతులు కారు అని మూడవ అధ్యాయములో పౌలు అన్నాడు (3:10). ఈ ప్రకటనను అనుసరించి విశ్వాసమూలముగా నీతిమంతులుగా తీర్చబడుట అను సిద్ధాంతమును "ప్రాయశ్చిత్తార్థబలి"గా ఉన్న యేసు రక్తము యొక్క త్యాగముతో పాటు అతడు తెలియజేయుచున్నాడు (3:22-26). అబ్రాహాముకు దేవుడు చేసిన వాగ్దానములు విశ్వాసమును బట్టి క్రైస్తవులకు ఎలా వచ్చాయో నాల్గవ అధ్యాయములో అతడు తెలియజేయుచున్నాడు. సున్నతి లేదా మోషే ధర్మశాస్త్రము అనునవి మనకు ఉద్దేశించబడినవి కావు, మనము వాటిని గూర్చి ఆలోచించవలసిన అవసరత లేదు. మానవులందరు సమస్యల పాలగునట్లు ఆదాము యొక్క అతిక్రమముకారణ మయ్యెను. మనము ఆ సమస్యలను గూర్చి ఆలోచించవలసిన అవసరత ఉన్నది. "ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను" (రోమా 4:25). యేసు ఈ విధముగా చేసినందుకై మనము సంతోషముగా ఉన్నాము.

యేసు మనకొరకు చనిపోవుట మనకెందుకవసరమై యున్నది? దేవుని సన్నిధిని ఆనందించుటకు క్రొత్త జన్మ మరియు విశ్వాసమూలముగా నీతిమంతులుగా తీర్చబడుట అనేవి మనకెందుకవసరమై యున్నవి? ఇటువంటి ప్రశ్నలకు జవాబు కొరకై అలాగే రక్తమాంస శరీరములో జన్మించిన ఒక మనిషి యొక్క సమస్యల గురించిన జవాబు కొరకై పౌలు మనలందరిని ఆదాము నొద్దకు వెనక్కి తీసుకెళుతున్నాడు. (రోమా 5:12).

మనం మరల వెనుకకు వెళ్ళి ఆదికాండము 3వ అధ్యాయములో ఆదాము అపరాధాన్ని పునఃపరిశీలన చేద్దాము. దేవుడైన యెహోవా ఆదాము, హవ్వను ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను (ఆది. 2:15). దేవుని ద్వారా ఇవ్వబడిన ప్రత్యక్ష ఆజ్ఞకు ఆదాము అవిధేయత చూపించాడు. ఈ సమయములో పాపము, మరణము లోకములో లేవు. మొట్టమొదటి మానవుడైన ఆదాము నుండి అవి వచ్చాయి. ఆదాము అపరాధము వలన అవి లోకములోనికి వచ్చాయి. ఈ ఆజ్ఞకు అవిధేయత చూపడం వలన పొందిన జరిమాన మరణము. మరణమనగా ఎడబాటు. దేవుని సన్నిదినుండి మరియు జీవవృక్షము నుండి ఆదాము హవ్వలు తోలివేయబడినారు. ఇది వారి భౌతిక మరణ ప్రారంభము కూడ (రోమా 8:20,21). ఈ విధముగా పాపము, మరణము మన లోకములోనికి ప్రవేశించాయి. మనమడిగే ప్రశ్న: అది మనకెలా వ్యాపించింది? అందరూ పాపము చేయుట వలన మరణము అందరికి సంప్రాప్తమాయెను (రోమా 5:12). ప్రత్యక్ష ఆజ్ఞకు ఆదాము అవిధేయత చూపించినట్లు మనం చూపించక పోయినప్పటికి అవే ఫలితాలను మనం అనుభవిస్తున్నాము.

మరణము మనకు ఎందుకు సంప్రాప్తమాయెను? మనము పాపము చేశాము గనుక మరణము మనకు సంప్రాప్తమాయెను. ప్రశ్న ఏమిటంటే, మనము పాపము చేయుటకై ఆదాము యొక్క అతిక్రమము ఎలా కారణమయ్యెను? ఆదాము పాపము చేసినందువలన మరణము మనకు సంభవించలేదను విషయము గమనించ బడవలెను. మన స్వంత పాపమును బట్టి

మనకు మరణము సంప్రాప్తించెను. జాగ్రత్తగా గమనించుము, రోమా 5:19 - "ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో." ఆదామును పోలి పుట్టిన మనుష్యులందరును వారి జీవితమందలి ఒక దశలో పాపులుగా మార్చబడుదురు కాని ఎందుకు?

ఆదికాండము 3వ అధ్యాయములోని మన అభ్యాసములో పై ప్రశ్నకు జవాబు కనబడును. ఆదాము దేవుని నిబంధనను అతిక్రమించినపుడు మంచిచెడుల తెలివిని అతడు పొందెను. ఆదాము అతిక్రమములను పోలి మనము పాపము చేయము. కాని పాపియైన ఆదామువలె మంచిచెడుల తెలివిని మనము కలిగియున్నాము గనుక మనము పాపము చేస్తున్నాము. మనస్సు, హృదయము మరియు మనస్సాక్షి యొక్క పరిపక్వతలో వృద్ధి అగుచుండగా ఇది ప్రతీ ఒక్కరికి జరుగును (రోమా 2:14,15). ఈ విధముగా మనుష్యులందరికీ మరణము సంప్రాప్తించును. ప్రతిఫలముగా ఆదాము యొక్క అతిక్రమమును బట్టి మనము పాపులుగా చేయబడితిమని కూడా చెప్పవచ్చు. ఇది ఆదాము పోలికలో పుట్టిన మనుష్యులందరి సందేహమైయున్నది. ఇది సందర్భమై నందున పౌలు, పాపులుగా మారి మరణమును అనుభవించపాలైన వారందరికీ ఆదామును శిరస్సుగా చూచెను. అలాగే అతడు "రాబోవువానికి గురుతై యుండెను" అనునట్లుగా కూడా ఆదామును చూచెను (రోమా 5:14).

దేవుని కృపతో రాబోవు వానిగా యేసుక్రీస్తు ఉండెను మరియు ఉన్నాడు. రోమా 3:22లో విశ్వాసము కలిగియున్న వ్యక్తికి దేవుని నీతి ఆయనయందే బయలుపరచ బడునని యేసుక్రీస్తు పరిచయము చేయబడెను. మన పాఠ్యభాగములో 15 నుండి 17 వచనములలో "ఆదామునందు" ఉన్న సమస్యలను మరియు "క్రీస్తునందు" ఉన్న ఆశీర్వాదములను చేర్చుచూ వ్యత్యాసమైయున్న సందర్భమును పౌలు చూపించుచున్నాడు. మనము దీనిని పరస్పరం విరుద్ధమైన అంశమని పిలువవచ్చును. ఎందుకంటే ఒకదానికొకటి ప్రత్యేకమైన మరియు వ్యతిరేకమైన రెండు గుంపులను పౌలు వివరించాడు. ఇది పరస్పరం విరుద్ధమైన అంశము (Dichotomy) అను దానికి నిర్వచనం.

మంచి చెడుల తెలివిని కలిగియుండుట ద్వారా కలిగిన ఫలితమును బట్టి మానవుడు ఎదుర్కొను ప్రతి సమస్యను దేవుని కృప ఆవరించబడుటను అతడు సూచిస్తున్నాడు. మనమందరమును దేవుని శిక్షా విధిని ఎదుర్కొంటాం. ఎందుకంటే మనం చెడును ఎంచుకుంటున్నాము. ఒక వ్యక్తి మంచిని ఎంచుకొన్నప్పుడు అతడు లేక ఆమె మంచిని చేయడానికి వీలుంటుంది; అలాగే, వారు చెడును ఎంచుకొన్నప్పుడు వారు మంచిని చేయరు. ఇది ఒక సమస్య. మన ప్రాయచిత్తార్ధబలియైన యేసుక్రీస్తు నందు ఉన్న మన విశ్వాసమును బట్టి తన నీతియను బహుమానము చేత శిక్షావిధియను సమస్యను దేవుడు పరిష్కరించెను.

ఆదాము నందు పుట్టిన మనుష్యుడు పాపము చేస్తాడు. ఎందుకంటే అతడు మంచిచెడుల తెలివిని కలిగియున్నాడు. మరణము పరిపాలించు శక్తిగా అతని జీవితములో సంప్రాప్తించును. అతడు శిక్షా విధిని తెలుసుకుంటాడు, అదియే దేవుని ఉగ్రత. ఆదామునందున్న ఇశ్రాయేలీయుల కొరకైన ఈ విషయములను చిక్కు పెట్టుటకై దేవుడు ధర్మశాస్త్రమును తెచ్చెను (రోమా. 3:19,20). ఈ ధర్మశాస్త్రము పది ఆజ్ఞలై యున్నది. మరియు లేవీయ యాజకత్వపు స్థితిగతులుగా ఉన్నది. "అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను" (రోమా 5:20).

లోకములో ఆదామునందు ఉన్న మన సమస్యల జాబితాను ఇది పూర్తిచేయును. ఇప్పుడు పాపము, మరణము, ధర్మశాస్త్రము మరియు దేవుని ఉగ్రతలను ఆదామునందు మానవుడు అనుభవించు సమస్యలవలె మనం కలిగియున్నాము. మరణములో పాపము ఏలెను (5:21) అను మాటను బట్టి పరిస్థితి సమీక్షించబడవచ్చు. అంటే ఆదామునందున్న పరిపక్వత చెందిన మనుష్యులందరు పాపము చేసి దేవుని నుండి దూరమాయెను. వారి జీవితములలో పాపము ఏలుచున్న శక్తిగా ఉన్నది.

పౌలు పత్రికలో ఈ సమస్యలన్నిటికి దేవుని పరిష్కారమును అతడు చెప్పు చున్నాడు. దేవుని యొక్క బలమైన కార్యము చేత మనము దానిని తెలుసుకుంటాము, మనము క్రీస్తుతో ఈ సమస్యలన్నిటి నుండి బయటపడగలము. సువార్తయందు విశ్వాసమును వృద్ధి చేసుకొని మరియు ఆయన క్రొత్త నిబంధనను అంగీకరించిన తరువాత మనము యేసుతో పాటు ఆయన మరణము, సమాధి మరియు పునరుత్థానము నందు చేరెదము. ఇది మన క్రొత్త జన్మ యొక్క చివరి ప్రక్రియ అయిన బాప్తిస్మము నందు జరుగును. "క్రీస్తునందు" మనము దేవుని విషయమై సజీవులమవుదుము. దేవుని ఉగ్రతకు బదులుగా దేవుని నీతిని మనము ఆనందిస్తాము. దీనిని రోమా 3:31 నుండి 5:11 వరకు ఉన్న లేఖనములో మనము తెలుసుకుంటాము. 6వ అధ్యాయములో ఏలుచున్న శక్తివలెనున్న పాపము నుండి విడుదల పొందుటయను అర్థమును మనము తెలుసుకొనగలము.

"ఆదామునందు" మరొక సమస్య ధర్మశాస్త్రమైయుండెను. పౌలు ఈ విషయమును 7వ అధ్యాయములోకి తీసుకువెళ్ళాడు. చివరిగా 8వ అధ్యాయములో మరణము నుండి విడుదల పొందుటయను పూర్తి అర్థమును మనము తెలుసు కుంటాము; లేదా నిశ్చయముగా చెప్పవలెనంటే దేవుని విషయమై సజీవులవుటయను అర్థమును తెలుసుకుంటాము. మనుష్యులందరు ఆదాము స్వభావము నందు జన్మించిరి. పరిపక్వత చెందిన మనస్సాక్షితో మంచిచెడుల తెలివిని వారు సాధకము చేసిన తరువాత ఇంకా ఆదామునందు అనగా క్రీస్తుకు వెలుపల ఉన్న వారైతే తప్పకుండా జీవితములో వారు ఓడిపోయిన వారుగా మారుదురు. దేవుని కుమారునిగా ఉండుటకు ప్రతీ

ఒక్కరూ సామర్ధ్యతను కలిగియున్నారు. యేసు యొక్క వ్యక్తిత్వము మరియు గుణము అనునవి ప్రతి ఒక్క వ్యక్తి యొక్క సామర్థ్యమైయున్నది. అయిననూ, లోకములో ఉన్న "ఆదామునందు" వారు ఇంకా నిలిచియున్నట్లయితే వారి "స్వభావము" లోక సంస్కృతి చేత ప్రవర్తింపబడుతుంది. రోమా 1:24-32లో చదువు చున్నట్లుగా మనము ఆ స్వభావమును గ్రహించుటకై అనుదిన వార్తా పత్రికలను చదివితే సరిపోతుంది.

## చర్చకోసం ప్రశ్నలు

1. రోమా పత్రిక యొక్క మొదటి నాలుగున్నర అధ్యాయములలో మనకుండవలసిన ముఖ్య ఆసక్తి ఏమిటని బోధింపబడెను?
2. లోకములో ఉన్న ప్రజలు ఏవిధముగా దేవుని కృపలోనికి ప్రవేశించి సమాధానమును కనుగొనగలరు?
3. ఈ లోకములోనికి పాపము మరియు మరణము ఎలా వచ్చెను?
4. ఆదాము యొక్క అతిక్రమము మనకు ఏవిధంగా సమస్యనిచ్చెను?
5. లోక రాజ్యములో ఆదాము నందు మానవుడు బాధపడు ప్రతి సమస్యకు దేవుడు ఎలా స్పందించెను?
6. మనుష్యులందరు ఒకవేళ వారి మనస్సు, హృదయము మరియు మనస్సాక్షి యొక్క పరిపక్వతలో జీవించినట్లయితే వారు పాపులుగా ఎందుకు మారుదురు?
7. లోకములో "ఆదామునందు" ఉన్న నాలుగు పెద్ద సమస్యల్ని వివరించుము.
8. మనపై పరిపాలించు శక్తివలెనున్న ఈ సమస్యలన్నిటి నుండి క్రైస్తవులముగా మనం ఎలా విడుదల పొందగలము?